## క్లుప్తంగా

### అనాథ విద్యార్థి గృహంలో కొత్త ఏడాది వేడుకలు

**దిల్‌సుఖ్‌నగర్:** అనాథ విద్యార్థి గృహం ఓ అద్భుత దేవాలయమని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వైస్‌చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డిజిల్లా యువజన సంఘం అధ్యక్షుడు లోకేష్‌గుప్తా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి బిస్కెట్లు, స్నాక్స్ అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేస్తున్న అధ్యక్షుడు మార్గం రాజేష్, కమిటీని అభినందించారు. సంఘం నాయకులు చింతల రజనీకాంత్, మహిళ అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, జనరల్ సెక్రటరీ శైలజ, మణిమాల, సుభాషిని తదితరులున్నారు.

### సత్కారం

**ఎల్‌బీనగర్:** బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కమిటీ సభ్యులు బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కాలనీ నూతన అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ట్రెజరర్ శంకరయ్య తదితరులున్నారు.

### కేటీఆర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**ఎల్‌బీనగర్:** మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం తెలంగాణ భవన్‌లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మర్యాద పూర్యంగా పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**వనస్థలిపురం:** వనస్థలిపురంలోని లిటిల్‌ల్యాంబ్ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సనత్‌నగర్ బైబిల్‌మిషన్‌కు చెందిన రెవ. శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్ రెవ.డా. సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చర్చి అధ్యక్షుడు టీ.ఎస్. బాబూరావు, కార్యదర్శి జార్జి ముల్లర్, సురేష్ కుమార్, భానుకిరణ్, ఎన్.జాన్, జాకబ్‌ప్రసాద్, రఘురాం, కాంతా రమేష్, విజయలక్ష్మి లాజరస్ తదితరులున్నారు.

### బీటీ రోడ్డు మంజూరు చేయండి

**మాడ్గుల:** మండల పరిధిలోని నల్లవారిపల్లికి సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ కేఎస్‌ఆర్ మిత్ర మండలి వ్యవస్థాపకుడు సంపత్‌కుమార్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని కసిరెడ్డి నివాసంలో కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సంపత్ కుమార్ తెలిపారు.

### శివాలయ నిర్మాణానికి విరాళాలు

**ఆమనగల్లు:** మండలంలోని మేడిగడ్డతండాలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి పలువురు విరాళాలు ప్రకటించారు. సోమవారం సర్పంచ్ అంబర్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆలయంలో ప్రతిష్ఠించే శివలింగాన్ని అందిస్తానని తండావాసి రవీందర్‌నాయక్ హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణం కోసం సర్పంచ్ అమర్‌సింగ్ రూ.1.25 లక్షలు, ఉపసర్పంచ్ మల్లేశ్‌నాయక్ రూ.50వేలు, శంకర్‌నాయక్ రూ.లక్ష, మాజీ ఎంపీటీసీ సభ్యులు రూ.50వేలు, రేషన్ డీలర్ కిషన్ రూ.25వేలు, ధ్వజస్తంభ నిర్మాణానికి రాంజ్యానాయక్ విరాళం ప్రకటించారు. దాతల సహకారంతో శివాలయాన్ని నిర్మించాలని తీర్మానం చేశారు.

### అన్నివర్గాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ నేత జంగయ్య గౌడ్



కానుకలు అందజేస్తున్న జంగయ్య గౌడ్

**మంచాల:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జంగయ్యగౌడ్ అన్నారు. సోమవారం కొర్రవాణితండాలో విశ్వవాణి ప్రార్థన మందిరంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున క్రైస్తవులకు అందించే క్రిస్మస్ కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నానునాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యానికి భరోసా



చిన్నారులకు పౌష్టికాహారం వడ్డిస్తున్న సిబ్బంది

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం
- పిల్లల బరువు, ఎత్తు నమోదు
- ఎదుగుదల కోసం పర్యవేక్షణ కార్డులు

**మహేశ్వరం:** చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన విద్యాబోధనతో పాటు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన ఆహారాన్ని సమకూరుస్తుంది. కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలను లెక్కిస్తూ పౌష్టికాహార లోప నివారణే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఫలితంగా రక్తహీనతతో బాధపడే చిన్నారుల సంఖ్య క్రమేపి తగ్గి పోతుంది. ఒకప్పుడు ఎక్కువ మంది పిల్లలు ఈ రుగ్మతతో బాధపడేవారు. ఎదుగుదల లేక ఆయాసం, నీరసం వంటి లక్షణాలతో ఉండేవారు. దీంతో చదువులపై సైతం శ్రద్ధ చూపలేకపోయేవారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నమోదైన పిల్లల ఎదుగుదలను నిత్యం అధికారులు పర్యవేక్షించారు. ఆకుకూరలు, పప్పు, కోడిగుడ్లతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడంతో చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతున్నారు.

**గ్రోత్ మానిటరింగ్‌తో తగ్గిన సమస్య**

మహేశ్వరం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో మహేశ్వరం, కందుకూరు, శంషాబాద్ మండలాల్లో మొత్తం 234 కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో గర్భిణులు–1799, బాలింతలు–1558, ఏడు నెలల నుంచి 12 నెలల చిన్నారులు–1773, ఏడాది నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు– 65,772, మూడు నుంచి ఆరేళ్ల వరకు–9,548 మంది చిన్నారులు ఉన్నారు. వీరిలో పోషణలోపం స్థితిలో సుమారు 1,258 మంది, తీవ్ర పోషణలోపంతో 120 మంది పిల్లలు బాధపడుతున్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గ్రోత్ మానిటరింగ్ చేస్తున్నారు. దీని కోసం పిల్లలకు ఎత్తు, బరువు తీయడానికి పరికరాలను ప్రభుత్వం అందించింది. ఐదేళ్లలోపు పిల్లలకు ఎత్తు, బరువు తదితర వివరాలను ఐసీడీఎస్ యాప్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు తెలపాలి. వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోతే అదనంగా పౌష్టికాహారాన్ని పిల్లలకు అందిస్తారు.



పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డు

### ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మహేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి అదనపు పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి నెల తప్పనిసరిగా గ్రోత్‌మానిటరింగ్ నిర్వహిస్తున్నాం. కుటుంబంలో తల్లి, పిల్లలకు కేంద్రాల నుంచి అసెస్‌మెంట్ కార్డులు అందించి దాంట్లో బరువులు, ఎత్తులు, ఆరోగ్యం వివరాలను పొందుపరుస్తాం. ప్రభుత్వం పిల్లల బరువును తక్కువ కాలంలో పెరిగేందుకు అన్ని రకాల ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన బాలామృతం ప్లస్‌ను అందిస్తోంది.

– షభానా, ఐసీడీఎస్, సీడీపీఓ, మహేశ్వరం

# ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ఇంజాపూర్ రోడ్డుపై పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన గుంత

**తుర్కయంజాల్:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి అలానే వదిలేస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లను తవ్వాలంటే ముందుగా మున్సిపాలిటీ నుంచి అనుమతి పొందడంతో పాటు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇచ్చిన అంచనా ప్రకారం ముందుగానే డబ్బులను డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధనలు ఏవీ పాటించకుండా పైప్‌లైన్లు, డ్రైనేజీ లైన్‌లను కలపడం కోసం ఎక్కడపడితే అక్కడ తవ్వి అలానే వదిలేస్తున్నారు. దీంతో అక్కడ గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా రోడ్లు తవ్వుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# అంబేడ్కర్ కలల సమాజాన్ని నిర్మిద్దాం



నాటక ప్రదర్శన ప్రారంభించి మాట్లాడుతున్న శైలజ, తదితరులు

**చేవెళ్ల:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' అనే అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలపై చూపుతున్న వివక్షను రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందజేశారన్నారు. ఆయన జీవిత ఆశయాలు, లక్ష్యాలను నేటి తరానికి తెలియజేయడం కోసం నాటకం ప్రదర్శించటం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చినట్లు అవుతుందన్నారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సామిల్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సీఐటీయూ డివిజన్ ఇన్‌చార్జి దేవేందర్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, సోషల్‌వెల్ఫేర్ అధికారులు మాధవి, సురేశ్, జయప్రద, పాండు, ఉపాధ్యాయుడు సుధాకర్, నాయకులు యాదయ్య, విజయ్, సత్యనారాయణ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ రాములోరి అక్షింతలు



నందిహిల్స్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న రామభక్తులు

**మీర్‌పేట:** అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను సోమవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని కాలనీలలో పంపిణీ చేశారు. నందిహిల్స్‌లో వెంకటేష్, విజయ్‌కుమార్, మురళీచారి, సిద్ధప్పలు ఇంటింటికీ వెళ్లి అక్షింతలను అందజేశారు. ఈ నెల 15వ తేదీ వరకు అక్షింతల పంపిణీ కొనసాగుతుందన్నారు.

**కందుకూరులో పంపిణీ..**

**కందుకూరు:** మండల పరిధిలోని కందుకూరులో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను సోమవారం గ్రామంలోని దేవాలయాల్లో పూజల అనంతరం రామభక్తులు పంపిణీ చేశారు.



కందుకూరు: అక్షింతలు పంపిణీ చేయడానికి వెళ్తున్న భక్తులు

# దేశానికే ఆదర్శం అయోధ్య ఆలయం

బీజేపీ నాయకుడు అంజిరెడ్డి

**మొయినాబాద్‌రూరల్:** అయోధ్య రామజన్మభూమి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల అంజిరెడ్డి, అయోధ్య రామజన్మభూమి సంరక్షక సభ్యులు రవీందర్‌చారి పేర్కొన్నారు. మండలంలోని అమ్డాపూర్ గ్రామంలో అయోధ్య రామజన్మ భూమి అక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. అయోధ్య రామజన్మ భూమిని సందర్శించి వచ్చిన రవీందర్ కుటుంబ సభ్యులకు రామజన్మభూమి అక్షింతలను, రసీదును అందజేశారు. జై రామజన్మభూమి, జై అయోధ్య అంటూ నాయకులు, యువకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నోముల అంజిరెడ్డితో పాటు మన్నె ప్రభాకర్‌రెడ్డి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



అక్షింతలను రవీందర్‌చారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న నాయకులు

# అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం

కాంగ్రెస్ నాయకులు
భీంభరత్, సురేందర్‌రెడ్డి

**షాబాద్:** అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు బ్రిటీష్ కబంధహస్తాల నుంచి భారతజాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, నాయకులు పామెన నర్సింహులు, అశ్వక్ అలీ, శ్రీను, చెన్నయ్య, నర్సింహులు, తదితరులున్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

# ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



కందుకూరు: శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో హోమం



పహాడీషరీఫ్: ఆలయంలోకి వెళ్తున్న భక్తులు

భక్తుల తాకిడి

**కందుకూరు:** మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ సంబరాలు జరుపుకొన్నారు. సోమవారం ఉదయం కొత్త ఏడాదిని పురస్కరించుకుని దేవాలయాలకు భక్తులు తరలివెళ్లి ప్రత్యేకంగా పూజలు చేశారు. దీంతో మండల పరిధిలోని పలు ఆలయాల్లో పూజలు కొనసాగాయి. పులిమామిడి శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా హోమం నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు**

**తుక్కుగూడ:** మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివశంకర్, పూజారులు అజయ్, మురళీశర్మ తదితరులు పాల్గొన్నారు.

**నూతన సంవత్సర శోభ**

**పహాడీషరీఫ్:** నూతన సంవత్సరం సందర్భంగా మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. సంవత్సరం ఆరంభం రోజున కలియుగ దైవాన్ని మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చి కొలిచారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పాలక మండలి సభ్యులు చర్యలు తీసుకున్నారు.



మీర్‌పేట: జిల్లెలగూడలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

### డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 192 మంది

**నాగోలు:** రాచకొండ పరిధిలోని ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 192 మంది మద్యం సేవించి వాహనలు నడుపుతూ.. పోలీసులకు పట్టుబడారు. మద్యం సేవించి వాహనలు నడపొద్దని పోలీసులు చెప్పిన పట్టించుకోకుండా మద్యం తాగి వాహనాలతో రోడ్డుపైకి వచ్చారు. ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ చౌరస్తాల వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 87 మంది పట్టుబడ్డారు.

- వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో 105 మంది మద్యం సేవించి పట్టుబడ్డారు. ఈ మేరకు ట్రాఫిక్ పోలీసులు వారి నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
- మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎల్‌బీనగర్‌లోని ట్రాఫిక్ టీటీఐలో కౌన్సిలింగ్ ఉంటుందని పోలీసులు వివరించారు.
- ఎల్‌బీనగర్ పరిధిలోని వివిధ ఫ్లైఓవర్‌లపై ప్రమాదాలు జరగకుండా ఆదివారం రాత్రి ఫ్లైఓవర్‌లను పోలీసులు మూసేశారు.

### క్రీడలతో ఆరోగ్యం

**షాబాద్:** క్రీడలు దేహదారుఢ్యానికి ఎంతో దోహదపడుతాయని దామర్లపల్లి గ్రామ సర్పంచ్ బోకుల లింగం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దామర్లపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 20వేలు ద్వితీయ బహుమతి రూ.10వేలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమి గెలుపునకు నాంది కావాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి క్రీడాపోటీలు ఉపయోగపడుతాయన్నారు.

### పొగమంచు కప్పేసిన వేళ



చలి తీవ్రతకు పొగమంచు తోడవ్వడంతో రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో సోమవారం తెల్లవారుజాము నుంచి మంచు దుప్పటిలా పరుచుకుంది. ఉదయం 8 గంటల వరకు మంచు కమ్మేసింది. కందుకూరు సమీపంలో శ్రీశైలం రహదారిపై లైట్ల వెలుగులో వాహనాలు ఇలా నిదానంగా వెళుతున్నాయి. బయటికి పనులపై వెళ్లే వారు అవస్థలు పడ్డారు.

- కందుకూరు

# పెండింగ్ బకాయిలు చెల్లించండి

షాబాద్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చందిప్ప జంగయ్య

**షాబాద్:** గ్రామ పంచాయతీ పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చందిప్ప జంగయ్య పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్‌ఎం మినీ స్టేడియంలో వారు విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు సంవత్సరం రోజుల నుంచి నిధులు రాక అభివృద్ధిలో వెనుకపడి పోయామన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచుల పదవీ కాలం పూర్తియిన తర్వాత స్పెషల్ ఆఫీసర్లను నియమించకుండా పూర్తి బాధ్యతలు సర్పంచ్‌లకే ఇవ్వాలని కోరారు. నిధుల విడుదల జాప్యంతో సర్పంచ్‌లు అటు ప్రజలకు సమాధానం చెప్పలేక ఇటు పనులు పూర్తి చేయలేక సతమతమవుతున్నారు. పారిశుద్ధ్య పను ల నిర్వహణకు నిధులు లేక , చిన్న పంచాయతీల సర్పంచ్‌లు ట్రాక్టర్ కిస్తీ చెల్లించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు చెత్త తరలింపు, అవెన్యూ ప్లాంటేషన్‌కు నీటి సరఫరా, ఇతరత్రా పనులకు ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్‌కు సైతం డబ్బులు లేవన్నారు. తాగునీటి పైపులైన్ల లీకేజీలు, వీధి లైట్ల కొనుగోలు, మోటార్ల మరమ్మతులను సైతం సర్పంచ్‌లే సొంతంగా చేయిస్తుండగా, ప్రతి నెలా సిబ్బంది వేతనాల కోసం నానా తంటాలు పడుతున్నామని వాపోయారు. కార్యక్రమంలో సర్ప ంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కుమ్మరి దర్శన్, లింగం, శ్రీని వాస్‌గౌడ్, వెంకటేశ్, నాయకులు రవీందర్, పాండు, రాజేందర్‌రెడ్డి, సత్యం, ప్రభాకర్ పాల్గొన్నారు.